ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.04.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు , ఎండిన పంటలకు ఎకరాకు 25 వేల రూపాయాల చొప్పున రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, MP బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ లో రైతు దీక్ష చేపట్టారు.
2. నీరు, విద్యుత్ నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యమే రాష్ట్రంలో పంటల నష్టానికి కారణమని , మాజీ మంత్రి, BRS ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు.
3. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై నిరాధార , అసత్య ఆరోపణలు చేస్తున్న ఇద్దరు కాంగ్రెస్ నేతలు, ఓ మంత్రిపై పరువు నష్టం దావా వేస్తానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు హెచ్చరించారు.
4. రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

---------

సంజయ్-రైతు దీక్ష

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పాటు సాగునీరు అందక పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్న డిమాండ్తో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారని అన్నారు.. రైతు భరోసా కింద రైతుకు ఎకరాకు 15 వేల రూపాయాల సాయం , 2 లక్షల రూపాయాల

రుణమాఫీ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర తోపాటు వరికి క్వింటాలుకు 500 రూపాయాలు బోనస్ ఇస్తామన్న హామీని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, వెంటనే బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తాలు , తరుగు, తేమతో సంబంధం లేకుండా ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు.

కరీంనగర్ పిటిసి

కేటీఆర్-ట్యాపింగ్

ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై ఆరోపణల పట్ల బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు అసహనం వ్యక్తం చేశారు. తనపై అసత్య ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు, ఓ మంత్రిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు . ఈ ఆరోపణలను న్యాయపరంగా ఎందుర్కొంటానని స్పష్టం చేశారు. తనపై అవమానకరమైన , నిరాధారమైన, అర్ధంలేని ఆరోపణలు చేస్తున్న వారు క్షమాపణ చెపాలని లే నిపట్ల చట్టపరమైన చర్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉం డాలని తెలిపారు. వాస్తవాలను ధృవీకరించకుండా తనపై అసత్య అరోణలు ప్రచురిస్తున్న , ప్రసారం చేస్తున్న ప్రసార మాధ్యమాలకు కూడా లీగల్ నోటీసులు అందిస్తామన్నారు.

(డెస్క్)

రైతులను ఆదుకోవాలి- హరీష్ రావు

నీటి నిర్వహణ, విద్యుత్ నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యమే రాష్ట్రంలో పంటల నష్టానికి కారణమని, కరువును నివారించే ప్రయత్నాలు ప్రభుత్వం చేయడం లేదని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. సిద్దిపేట జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని , ధాన్యానికి

500 రూపాయాల బోనస్ ఇవ్వాలని , రైతు భరోసాను అమలు చేయాలి , రైతు ఋణమాఫీ చేయాలనీ కోరుతూ జిల్లా కలెక్టర్ మను చౌదరికి హరీష్ రావు నేతృత్వంలోని ప్రజాప్రతినిధుల బృందం ఈరోజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ..
బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు పొలంబాట పట్టాకే ప్రభుత్వం పంటల విషయంలో కళ్ళు తెరిచిందన్నారు. వడగళ్ళతో దెబ్బతిన్న , నీరు లేక ఎండిన పంటలకు ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

పిటిసి, సిద్దిపేట

సిరిసిల్ల-కల్తీ కల్లు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కల్తీ కల్లు తాగి ఎనిమిది మంది వ్యక్తులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వేములవాడ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా )

సర్వాయి పాపన్న-సిరిసిల్ల

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పాడాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ , మాజీ ఎంపీ , బిఆర్ఎస్ కరీంనగర్ లోక సభ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

(పిటిసి రాజన్న సిరిసిల్ల జిల్లా)

సిరిసిల్ల-వరి

రైతులు వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని , కామరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సూచించారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం

కన్నాపూర్, శెట్టిపల్లి, పరిమల్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను , కామారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ప్రారంభించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా )

సిరిసిల్ల-మిల్లర్లు

యాసంగి సీజన్ లో ప్రతి మిల్లర్ ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సీఎంఆర్ బియ్యం సరఫరా , రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ ధాన్యాన్ని దిగుమతి చేసుకొని ప్రతి రోజు ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**CHHATTISGARH-MAOISTS KILLED**

ఛత్తీస్‌గఢ్‌లో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త బృందం - బస్తర్ డివిజన్‌లోని బీజాపూర్ జిల్లా, గంగలూర్ ప్రాంతంలో జరిపిన గాలింపు చర్యలలో భాగంగా ఈ ఎదురుకాల్పుల సంఘటన చోటు చేసుకుంది. కాల్పుల అనంతరం నలుగురు మావోయిస్టుల మృత దేహాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకుంది. సంఘటనా స్థలంలో కొన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

ఎన్ ఎస్ డి

ఎండలు-సీఎస్

రాష్ట్రంలో ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. మరో ఐదు రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు రెండు మూడు డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక, ఏప్రిల్, మే

మాసాల్లో అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండలు ఉన్నందున వడదెబ్బ , డీ-హైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో త్రాగు నీటి సరఫరా , అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ రెండు మాసాల్లో రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణా ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం లలో 45 డిగ్రీలకు ఉష్టోగ్రతలు చేరుకుని తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు.

డెస్క్

సంగారెడ్డి -కలెక్టర్ సమీక్ష

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ప్రజారోగ్యం, జిల్లా అభివృద్ధి పనులపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఈ రోజు కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యం , తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ కూలీలు 12 గంటలలోపు పనులు పూర్తీ చేసుకోవాలని, ఉదయం సాయంత్రం వేళలోనే ఉపాధి పనులు చేపట్టే విధంగా ఏపీఎం , పిఓలకు తగిన సూచనలు చేయలని ఆదేశించారు.

(పీటీసీ, సంగారెడ్డి)

సిరిసిల్ల-కలెక్టర్

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున , తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్ పి గౌతమి లతో కలిసి వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల సూచించే గోడపత్రికను ఆవిష్కరించారు. వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని , అత్యవసర పరిస్థితి అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి4 గంటల వరకు బయటకు రావొద్దని సూచించారు.

(పీటీసీ, సిరిసిల్ల)